

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం, 23 జూన్ 2025
8 పేజీలు

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

### - మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా,ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను సోమవారం మండల, డివిజనల్, మున్సిపల్‌స్థాయిల్లోకూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో జూన్ 23వ తేదీ సోమవారం ఉదయం 10గంటల నుంచి యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లాస్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.అలాగే, ఇంటినుంచే ఆన్‌లైన్‌ద్వారా ఫిర్యాదు చేసేందుకు,ప్రభుత్వంఅందించిన అధికారిక వెబ్‌సైట్ https://meekosam.ap.gov.inఫిర్యాదు నమోదు, ఫిర్యాదులస్థితి తదితరసమాచారం తెలుసుకోవాలంటే, 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు.ఈవ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకుచేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

### ప్రజా సంక్షేమమే

# ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి డా.నిమ్మల రామానాయుడు
- బూరుగుపల్లి,కె.ఎస్ పాలెంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం





**యలమంచిలి,మేజర్‌న్యూస్:** ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మండలంలోని బూరుగుపల్లి, కంచుపాలెం గ్రామాల్లో ఆదివారం మంత్రి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఆరెండుగ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంభించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.ఈసందర్భంగా బూరుగుపల్లిలో టిడిపి మండలఅధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీ నాటికే పింఛన్ లబ్ధిదారులకు మూడు వేలకోట్ల రూపాయలను అందజేస్తున్నామన్నారు. తమది చేతల ప్రభుత్వమే కానీ మాటల ప్రభుత్వం కాదన్నారు.గత వైసిపి

- తరువాయి 2లో..

## నేడు యధాతధంగా పిజిఆర్ఎస్

: జిల్లా కలెక్టర్ నాగరాణి




**భీమవరం,మేజర్‌న్యూస్:** ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, డివిజన్, మునిసిపల్,మండలస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించితమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదాముస్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. అదేవిధంగా అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam .ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును.అలాగేవారిఅర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి స్థితికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కినేరుగాకాల్‌చేయవచ్చునికూడా తెలియజేసారు.


### యధేచ్ఛగా బోడపాడులో

# కోడి పందాలు

### - కత్తి కట్టి, బరిపెట్టి,మందుతో యువకుల విన్యాసాలు







**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** సహజంగా సంక్రాంతి వచ్చిందంటే విందు వినోదంతో పాటు కోడి పందాలునిర్వహిస్తూఉంటారు.కానీ ఈ గ్రామంలో అనుమతులుఅవసరంలేదు.ప్రతిరోజు మధ్యాహ్నాం అయ్యిందంటేచాలు ఎక్కడెక్కడి వారు ఈ ప్రాంతాలకు వస్తుంటారని కోడిపందాలు నిర్వహిస్తూ ఉంటారని పలువురు గ్రామస్తులువాపోయారు. ఫలితంగా ఆర్థికంగా కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి అంటూ సమాచారం అందించారు. వివరాల్లోకి వెళితే పెంటపాడు మండలం బోడపాడు గ్రామంలో ఊరి శివారు ప్రాంతంలో కాలువ ప్రక్కన ఒక మాదిరి చిన్న సైజుబరి తయారుచేశారు.నిర్వాహకులు ఎవరనేది ఎవరూ చెప్పడం లేదు. కానీ అందరికీ నిర్వహించే సమయంముందుగానే సమాచారం అందుతుంది. చుట్టుపక్కల నుండి 60 నుండి 100 వరకు వివిధ వాహనాల్లో అక్కడికి చేరుకుంటారు. ఆ వాహనాలన్నీ ఊరికి చివరగా ఒక నిర్మానుష్య ప్రదేశంలో పార్కింగ్ చేస్తారు.బరి ప్రదేశానికి సుమారు అరకిలో మీటరు నడుచుకుంటూ వెళతారు. కొత్త వాళ్ళు ఎవరైనా వాహనాలపై అటువైపువస్తేనిర్వాహకులకు,ముఖ్యులకు ముందుగానే సమాచారం అందుతుంది. ఇంకేముంది బరికాళీచేసి జూదగాళ్లునాలుగు వైపులా పారిపోతారు.ఆవస్తున్న వాళ్లు పాత్రికేయులు అవ్వచ్చు, పోలీసులు కావచ్చు. ఇప్పటివరకు పలుసార్లు పోలీసులు తనిఖీలు జరిగినప్పటికిని ఏ ఒక్కసారి ఆప్రదేశంలో కేసు నమోదు చేయలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈరోజు సంఘటన స్థలానికి సూర్య ప్రతినిధి చేరుకునే సరికి సుమారు 70మంది పైనే జూదగాళ్ళు ఉన్నారు.సంఘటన ప్రదేశానికి వెళ్లగానే

- తరువాయి 2లో..

## సమస్య మీది - పరిష్కారం నాది

: ఎమ్మెల్యే ఆరిమిల్లి




**తణుకు,మేజర్‌న్యూస్:** మీకు వార్డుల్లో గ్రామాల్లో ఏళ్ల తరబడి సమస్యలుతిష్ఠవేశాయా రండి పరిష్కరించుకుందాం. మీసమస్యల పరిష్కారానికి ఒకకొత్త ఆలోచనతో మీ ముందుకు వచ్చామని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.మీసమస్యమా పరిష్కారం సరికొత్త నూతనయాప్‌ను మీకోసం అందుబాటులోకి తీసుకొచ్చామని,మీరు చేయాల్సిందల్లా 94934 22222 నెంబర్‌కు వాట్సాప్‌లో హాయ్ అని పంపి మీ సమస్యను మాకు పంపితే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఇలామీపరిధిలో ఉన్న సమస్యలను మాదృష్టికి తీసుకు రావచ్చుఅన్నారు. అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిద్దామని ఎమ్మెల్యే ఆరిమిల్లి వివరించారు.

# మావుళ్ళమ్మ జాతరను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం,మేజర్‌న్యూస్ :** అమ్మవారి గ్రామోత్సవాలు, జాతరలు గ్రామశాంతిని కోరుకుంటాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు.

36వ వార్డులోని రామరాజుతోటలో మావుళ్ళమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి 40వ జాతర మహోత్సవాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా సేవ సమితి సభ్యులు సంప్రదాయబద్ధంగా మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ 5రోజులపాటు జాతర మహోత్సవాలు జరుగుతాయని, 27న అన్న సమారాధన జరుగుతోందని అన్నారు.

అనంతరం డప్పులవాయిద్యాలు, గరగల నృత్యాలు, శక్తివేశాలతో అమ్మవారి జాతర కన్నుల పండువగా జరిగింది. మావుళ్ళమ్మ సేవా సమితి సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

---

# యోగాంధ్ర- ఆరోగ్య ఆంధ్రా



**- పాఠ్యాంశంగా యోగాను ప్రవేశపెడితే**
**అద్భుత ఫలితాలు - చేయూత రవి**

**కాకినాడ, మేజర్ న్యూస్** : స్థానిక బాలాజీ చెరువు సమీపాన ఉన్న పి.ఆర్. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చేయూత సంస్థ సంయుక్తా ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డి.ఐ. కె.వి.వి.సత్యనారాయణ పాల్గొనగా, ఇతర పాఠశాలల నుండి 200 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పీడీ లు పట్టాభి, బేగం ల ఆధ్వర్యంలో ఆసనాలు వేశారు. వక్తలు ప్రధానోపాధ్యాయులు ప్రేమ జ్యోతి, చేయూత వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ లు మాట్లాడుతూ యోగాంధ్ర కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషి ఫలితంగా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు రావడమే కాక గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు కూడా కైవసం చేసుకోవడం గొప్ప విషయంగా చెప్పారు. యోగ విద్య ద్వారా కలిగే ప్రయోజనాలను గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక శిక్షణ తరగతులను, నిర్వహించడమే కాక అవగాహన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం ఆరోగ్యాంధ్రకు స్వర్ణ యుగముగా డాక్టర్ రవికుమార్ ప్రస్తావించారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సాహసోపేతమైన విషయంగా ప్రస్తావిస్తూ దీని ద్వారా రాష్ట్రానికి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని డాక్టర్ రవికుమార్ చెప్పారు. యోగా ను పాఠ్యాంశంగా ప్రవేశపడితే రాష్ట్ర ప్రయోజనం ఆశించిన ఫలితాలు తప్పక పొందగలమని డాక్టర్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాధ్యతలు నిర్వహించడం ఆయన ఆధ్వర్యంలో ఎన్నడూ లేని విధంగా యోగాంధ్రప్రదేశ్ కు చర్యలు తీసుకోవడం శుభప్రణామంగా డాక్టర్ రవి కుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించబడిందని, ముఖ్యంగా కాకినాడ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎన్నడూ జరగని విధంగా విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా డాక్టర్ రవికుమార్అభినందించారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పాఠశాలలోనూ యోగాసనాలు వేసే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించే విధంగా ప్రణాళికలును కమిటీ సభ్యులతో సమీక్షించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని రవికుమార్ ప్రకటించారు. అనంతరం ఆసనాలు వేసిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 18 మందికి సుమారు 16 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్** : కాకినాడ గుడారిగుంటలో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం పరిధిలో గల 18 మందికి సుమారు 16 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్ధిదారులు దొడ్డ శివ పార్వతి, పబ్బినిడి ఆదిలక్ష్మి, పొన్నాడ శ్రీదేవి, సరిపల్లి జ్యోతి, కురుకూరి సాయిరాం, పెమ్మిరెడ్డి అమ్మాజీ, కొండపల్లి శివ శంకర్, ఆకన ప్రేమవతి, చెల్లె శ్రీనివాస్, పెదపూడి ఫణి, ఎల్లబోయిన భార్గవ్, వాతాడ మహేశ్వర్, వాడ్రెవు సూర్యనారాయణ, అడపా వరలక్ష్మి, కామాడి సత్యవతి, నడిపూడి నారాయణ, కోప్పన తమ్మారావు, లింగంశెట్టి కుమారి లకు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ, గత ప్రభుత్వ పనితీరు వల్ల ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్నా కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారని, ఇప్పటివరకు 1 కోటి 5 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులు 95 మందికి అందించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మొదటిపేజి తరువాయి**

పాలనలో ప్రజా సమస్యలను పక్కనపెట్టిపబ్బంగడుపుకున్నారని విమర్శించారు. అలాగే గతంలో అమ్మఒడి ద్వారాకుటుంబంలో ఒక్కరికి మాత్రమే అవకాశం ఉండేదన్నారు. కానీ తమ ప్రభుత్వంలో కుటుంబంలో ఎంతమంది ఉన్నా అందరికీ వర్తించేలా తమ అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా కోట్లాది రూపాయలు నిధులు తెచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. గతంలో రైతు పండించినధాన్యాన్ని ఇంటికి తెచ్చుకునేందుకు సరైన రోడ్డు సదుపాయం లేక రైతన్నలు అష్ట కష్టాలు పడేవారన్నారు. ఆ సమస్యను గుర్తించి నియోజకవర్గంలో రోడ్లునిర్మాణం చేశామన్నారు. అలాగే వశిష్ట గోదావరి నదికి వరదల సమయాల్లో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యే వారన్నారు. కె.ఎస్ పాలెం నుంచి వైవీ లంక వరకు రూ 8.కోట్లునిధులతో బలహీనంగా ఉన్నఏటిగట్లను పటిష్ట పరచడం జరిగిందన్నారు. తొలుత బూరుగుపల్లి కె.ఎస్ పాలెం ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికి అడుగడున హారతులు పట్టి నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు బోనం నాని,చేగొండి రవి శంకర్,ఆరిమిల్లి రామ శ్రీనివాస్,కడలి గోపాలరావు, పీతల శ్రీనివాస్,మాత రత్నరాజు సర్పంచ్‌లు లక్ష్మీ శ్రీనివాస్, సూర్యనారాయణ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యధేచ్ఛగా బోడపాడులో కోడి పందాలు

**మొదటిపేజి తరువాయి**

నలదిక్కల పారిపోయారు. ఒకరు కాలువ ఈదుకుంటూ రెండవ పక్కకి వెళ్లిపోయిన చిత్రంమనం గమనించవచ్చు. సంఘటన స్థలంనుండి పెంటపాడు ఎస్ఐ స్వామికి సమాచారం అందించి అక్కడ జరిగిన కోడిపందాలుకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. 8కిలోమీటర్ల దూరం ఉన్న పోలీస్ స్టేషన్ నుండి సంఘటన స్థలానికి రావడానికి సుమారు అర్థగంట సమయం పట్టడంతో జూదగాళ్ళువారు వదిలిపెట్టిన ఆరు వాహనాలను, కోళ్లను, సెల్‌ఫోన్లను, చెప్పులను సంఘటన స్థలానికి వచ్చి తీసుకొని దర్జాగా వెళ్ళిపోయారు. ఈతతంగం జరిగిన అరగంటకు పోలీసులు రంగ ప్రవేశం చేశారు. అప్పటికే జరగవలసినంత జరిగిపోయింది. పలువురు వీడియోలు డిలీట్ చేయమని ప్రాధేయపడ్డారు, పైరవీలు కూడా చేశారు. కానీ బోడపాడు ప్రజలు మాత్రం కోడి పందాలు ఈ ప్రాంతంలో జరగకుండా చూడాలని కోరుతున్నారు.

## కోడి పందాల శిబిరాలపై పోలీసుల దాడి

**నూజివీడు,మేజర్‌న్యూస్** : నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట శిబిరాలపై దాడి చేసి 20 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.18,360 నగదును స్వాధీనం చేసుకున్న రూరల్ ఎస్సై జ్యోతి బసు. ఆదివారం నూజివీడు మండలం పాత రావిచర్లలో పేకాట శిబిరంపై దాడి చేసి 9 మంది పేకాటరాయులను అరెస్టు చేసి,వారి వద్ద నుండి రూ.12,160 రూపాయల నగదును స్వాధీనం పరుచుకున్నట్లు తెలిపారు. పోతిరెడ్డిపల్లిలో పేకాట శిబిరంపై దాడి నిర్వహించి 8 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.6200 నగదును స్వాధీన పరుచు కున్నట్లు తెలిపారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్** : సోమవారం ఉదయం 10:30 ని.లకు మండల పరిషత్ అధ్యక్షులు, పెంకే సత్యవతి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశము మండల పరిషత్ కార్యాలయము సమావేశ మందిరము నందు నిర్వహించబడునని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డి శ్రీలత తెలిపారు.

ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొననున్నారని కావున వివిధ శాఖల మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

# వై.ఎన్ కళాశాలలో ఎం.జె.మాణిక్యరావు శత జయంతి ఉత్సవాలు




ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ గోపి మూర్తి

**నరసాపురం,మేజర్‌న్యూస్** :స్థానిక శ్రీ వైఎన్ కళాశాలలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన మండలి సభ్యులు,అనుబంధ కళాశాలల ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎం.జె. మాణిక్య రావు వందవ జన్మదిన వేడుకలను ఆదివారంఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉభయ గోదావరి జిల్లాల శాసన మండలి సభ్యులు బి. గోపి మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ఎయిడెడ్ అధ్యాపకులకు ఎం. జె. మాణిక్యరావు దేవుడు లాంటి వారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని, ఆయన స్మృతిగా శత జయంతి ఉత్సవాలను ఇక్కడ జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు.శ్రీ వై ఎన్ కళాశాల, బి.జి.బి. ఎస్ మహిళా కళాశాల, ఎస్.వి.కె.పి.& డా.కె.ఎస్. రాజు, పెనుగొండ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో జరపడం కళాశాలల మధ్య ఆహ్లాద కరమైన అనుబంధాన్ని తెలియచేస్తుందని, అంతటి మహోన్నత వ్యక్తి యొక్క జయంతి ఉత్సవాలలో నేను పాల్గోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎయిడెడ్ అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని' అన్నారు.

అనుబంధ కళాశాలల ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కొండ్రు మోహనరావు మాట్లాడుతూ,' జి.ఓ.నంబర్ 42 తెచ్చిన ఇబ్బందులను గుర్చి వివరించి, మాణిక్యరావు శత జయంతి వేడుకలను ఈ సంవత్సరం అంతా నిర్వహిస్తూ, వంద మంది అధ్యాపకులకు అవార్డులను ఇవ్వాలని ఆక్ట ఏ. పి నిర్ణయించిందని అన్నారు. జనరల్ సెక్రటరీ ఎం. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ' మాణిక్య రావు శత జయంతి వేడుకలు మన హయాంలో, మనం నిర్వహించడం ఆయన మనకు చేసిన సేవలకు చిరు సత్కారంగా భావిస్తున్నానని' ఆయన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షుడుగా, వై.ఎన్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనక రావు, బి.జి.బి.ఎస్. మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.నీరజ, పెనుగొండ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి.అప్పారావు, మాజీ ఆక్ట జనరల్ సెక్రటరీ ఎస్. ఎం. మహేశ్వరి, ఇతర ప్రాంతాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**ఏలూరు,మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య విభాగంలోపనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులకు రావలసిన ఇంక్రిమెంట్లు, మెడికల్ బిల్లులు,లీవ్ ఎన్ క్యాస్మెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఏఐటియుసి డిమాండ్ చేసింది.ఆదివారం స్థానిక స్ఫూర్తి భవనంలో మున్సిపల్ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏఐటియుసి జిల్లా నాయకులు పి కిషోర్, లు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బజంత్రీ శ్రీనివాస్ లు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ నందు పారిశుద్ధ్య విభాగం లో పనిచేస్తున్న 140 మంది పర్మినెంట్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు, మెడికల్ బిల్లులు, లీవ్ ఎన్ క్యాస్మెంట్ తదితర బిల్లులు 3 సంవత్సరాల నుండిబకాయిలు ఉన్నాయన్నారు. వీరిలో చాలామందికి మూడు సంవత్సరాల నుండి ఇంక్రిమెంట్లు, స్పెషల్ ఇంక్రిమెంట్లు (6,12,18,24), బకాయిలు, 9 నెలల నుండి మెడికల్ బిల్లులు, గత రెండున్నర సంవత్సరాల నుండి చనిపోయిన, రిటైర్మెంట్ అయిన వారికి రావలసిన లీవ్ ఎన్ క్యాస్మెంట్ బిల్లులు బకాయిలు చెల్లించడం లేదన్నారు.ఎలగాడ దుర్గారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్. ఉపాధ్యక్షులు. దొడ్డికర్ల నాగబాబు, వై ప్రసాదు, కే నాగేంద్ర, బొచ్చ శంకర్ ,బంగారు లక్ష్మి ,మాదుగుల భవాని, బంగారం అంకమ్మ ,బంగారు సురేష్, పొద్దుటూరు సురేష్ ,బంగారు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




**నరసాపురం,మేజర్‌న్యూస్:** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా పలు సేవ కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు.క్లబ్ అధ్యక్షులు నూలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఉచితంగా డయాబెటిస్ టెస్టులు 300 మందికి చేశారు. అనంతరం చెప్పులు కుట్టే వారికి కావాల్సిన పనిముట్ల కిట్ లను అందచేశారు. అప్పన ప్లాజాలో మీటింగ్ నిర్వహించి ఒక రైతును ఘనంగా సత్కరించారు. కోవెల గుడిలో 1000లీటర్ల వాటర్ ట్యాంక్ లను క్లబ్ తరుపున బహుకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ జయంతి వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కనగళ్ల రామకృష్ణ, క్లబ్ అధ్యక్షులు నూరిశ్రీనివాస్, సెక్రటరీ కంచర్ల బాబ్జీ, ట్రెజరర్ కోట్ల బాలకృష్ణ వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# 'కొట్టు' ఒక అవినీతి అనకొండ - జనసైనికుల ధ్వజం




**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్** : కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ పైన, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పైన మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ చేసిన విమర్శలకు జనసైనికులు తీవ్రంగా స్పందించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో పలువురు ముఖ్య నాయకులు కొట్టు సత్యనారాయణ పై ఘాటైన విమర్శలు చేశారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అవినీతిని ప్రశ్నించారు.పైబోయిన రఘు మాట్లాడుతూకొట్టు సత్యనారాయణ రాజకీయం మొదలుపెట్టినప్పటి నుంచి తానుకు తెలుసని అలాంటి వ్యక్తి రాజకీయరౌడీ అనడంలో సందేహం లేదన్నారు. వ్యవస్థలో ఎక్కడైనా చట్టపరంగా కొన్ని సమస్యలు వస్తాయి. అయితే వాటిని రాజకీయాలకు ఆపాదించడం తగదని తెలిపారు. పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పై కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మపై కొట్టు సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలను ఖండించారు.

జనసేన నియోజకవర్గం ప్రతినిధి సజ్జ సుబ్బు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తున్న బొలిశెట్టి శ్రీనివాసు, వర్మలను విమర్శిస్తే జనసైనికులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. జనసేన నాయకులు అడబాల నారాయణమూర్తి పట్టణంలో ఏళ్ల తరబడి నిలిచిపోయిన పనులను పూర్తి చేసేందుకు దాతల సహకారంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ పై విమర్శలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లా బాబి, అడబాల నారాయణమూర్తి, పాలూరి వెంకటేశ్వరరావు, చాపల రమేష్,మైలవరపురాజేంద్రప్రసాద్, నీలిపాలదినేష్,పైబోయిన వెంకట రామయ్య, గుండుమోగుల సురేష్, మద్దాల మణికుమార్, అడబాల మురళి, మలపాక చిట్టి, నల్లగంచి రాంబాబు, గట్టెం నాని, కోట శ్రీరామ్,మట్ట రామకృష్ణ,బుర్ర వెంకటేశ్వర రావు ,ఎర్రంశెట్టి శ్రీను,ఎర్ర శ్రీను,దంగేటి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో వీధి సమావేశాలు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** వికసిత భారతదేశపు అమృతకాలం– సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరిగిన భారతీయ జనతా పార్టీ పాలకొల్లు పట్టణ అధ్యక్షులు కొల్లి కొండా ప్రసాద్ ఆధ్వర్యంలో పాలకొల్లులో వీధి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, వికసిత భారత్ ఇన్చార్జ్ జక్కంపూడి కుమార్, కృష్ణాజిల్లా ఇన్చార్జి ఉన్నట్ల కబర్ది,సీనియర్ నాయకులు రఘు,బోడ కనకరాజు,గవర పవన్ నాయుడు, మల్లవోలు సురేష్, చందాని లక్ష్మీనారాయణ,నాలం బాబి,శేషాద్రి,వేరుకొండ దుర్గాప్రసాద్,చెరుకూరి శ్రీనివాసరావు, ఉమా శ్రీనివాస్,బెల్లంకొండ నరసింహా రావు,బొక్కా నరసింహ మూర్తి,కాయలకిషోర్,తదితరనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు,

# వట్లూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈ నెల 23వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వట్లూరు సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి సిధార్థ 11 కెవి ఎంఆర్సి ఫీడరు 11 కెవి సత్రంపాడు ఫీడరులకు వార్షిక మరమ్మతుల నిమిత్తం కరెంట్ నిలిపివేయబడును. సత్రంపాడు,మండవ వారి స్ట్రీట్ విద్యుత్ కాలనీ ఎంఆర్సి కాలనీ ప్రాంతాలకు కరెంట్ అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటీకరణ వద్దు




– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

**ఏలూరు,మేజర్‌న్యూస్:** పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటీకరణ చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక అన్నే భవనంలో పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటీకరణ అంశంపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రోజురోజుకీ ఆయిల్ పామ్ విస్తీర్ణం పెరుగుతోందని, దేశంలోనే అత్యధికంగా ఏలూరు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు ఉందన్నారు. సహకార రంగంలో ఉన్న ఆయిల్ ఫెడ్‌కర్మాగారాన్నిఅభివృద్ధిచేయకుండా ప్రైవేటీకరించాలనే ప్రభుత్వ యోచన విరమించుకోవాలని కోరారు.నూతన ఆయిల్ ఫెడ్ కర్మాగారం నిర్మాణానికి ప్రభుత్వాలు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారంలో వస్తున్న రికవరీ శాతం ఆధారంగానే ధర నిర్ణయం జరుగుతుందని చెప్పారు. తెలంగాణ రికవరీ శాతం పై ఆధారపడి ధర నిర్ణయించడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో ఆంధ్ర ప్రాంత ఆయిల్ పామ్ గెలలు తెలంగాణలోని అప్పారావుపేట తెలంగాణ ఆయిల్ ఫెడ్ కర్మాగారంలో మిల్లింగ్ చేస్తే తెలంగాణ కంటే ఆంధ్ర గెలలకు ఎక్కువ రికవరీ శాతం వచ్చిందని గుర్తు చేశారు.ఇప్పటికైనా పెదవేగి పాత ఆయిల్ ఫెడ్ కర్మాగారం స్థానంలో నూతన కర్మాగారం నిర్మించేందుకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ప్రైవేటీకరిస్తే ఊరుకునేది లేదని, రైతులను సమీకరించి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం









**చింతలపూడి,మేజర్‌న్యూస్:** చింతలపూడి నగర పంచాయతీలో చార్లెస్ నగరకు చెందిన గడ్డంశాంత కుమార్ అనే యువకుడు శనివారం ఉదయం 11 గంటల సమయంలో ఇద్దరు స్నేహితులతో కలిసి మద్యం సేవించి నాగిరెడ్డిగూడెం తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు తన దగ్గర ఉన్న చేపల వల మెడకుచుట్టుకొని నీటిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న,చింతలపూడి సబ్ ఇన్స్పెక్టర్ కె.సతీష్ కుమార్, వారి సిబ్బంది,అగ్నిమాపక సిబ్బంది రాత్రి 7గంటల వరకు గాలింపు చర్యలు చేపట్టారు. వర్షం రావడంతో వెళ్లిపోయి తిరిగి ఆదివారం ఉదయం 6గంటలకు అగ్ని మాపకసిబ్బంది,కోటా కోటేశ్వర రావు, వినాగరాజు, కేరాంబాబు,ఈ రామకృష్ణ,బి.నాగరాజు గంటలకు గాలింపు చర్యలు చేపట్టగా ఉదయం 8 గంటలకు గడ్డం శాంత కుమార్ మృతదేహం లభ్యం అయింది.మృతదేహాన్ని అగ్నిమాపక సిబ్బంది బంధువులకు అప్పగించారు.గాలింపు చర్యలను ఎస్సై సతీష్ కుమార్‌తో పాటు,ఏఎస్ఐ కిషోర్, హెడ్‌కానిస్టేబుల్ జయరాజ్‌పర్యవేక్షించారు.

# శ్రీ జలా పరమేశ్వరస్వామిని దర్శించుకున్న జెడ్‌పి చైర్ పర్సన్ పద్మశ్రీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక దక్షిణ వీధిలో కొలువై ఉన్న శ్రీ జలా వ వా రే శ్వ ర స్వా వి ం ఆలయాన్ని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆదివారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల జయేంద్ర శర్మ ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, చైర్ పర్సన్ అమ్మవారి ఆశీస్సులు తీసుకుని జిల్లా ప్రజల శాంతి, ఆనందం,సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.అలాగే, ఆమె ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి స్వచ్ఛత,అభివృద్ధి పనులపై ఆలయ కమిటీతో చర్చించారు. ఆలయ అభివృద్ధి కోసం అవసరమైన సహకారాన్ని జిల్లా పరిషత్ తరఫున అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

# క్రీడాకారిణులపై కోచ్ లైంగిక వేధింపులు ?

**– పోలీసులకు బెంగళూరు స్పోర్ట్స్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఫిర్యాదు**

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) హాస్టల్ ఇన్చార్జి ,అథ్లెటిక్స్ కోచ్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి. 10 మంది క్రీడాకారిణిలు.ఏలూరులో ఉన్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్)లో శిక్షణ పొందుతున్న బాలికలు లైంగిక వైదింపులకు గురవుతున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందటంతో బెంగుళూరు నుంచి వచ్చిన ఓ అధికారుల బృందం శాయ్‌లో విచారణలో చేపట్టింది.అక్కడ వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్, తదితర విభాగాల్లో శిక్షణ పొందుతూ వసతి పొందుతున్న బాలికలను శనివారం ఆ అధికారులు విచారించి,పూర్తి వివరాలు వారివద్ద రాబట్టారు. లైంగిక వేదింపులు వాస్తవమేనని తెలుసుకుని ఏలూరు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు.దీంతో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాథమిక విచారణకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. ప్రధానంగా సాయి ఇన్చార్జ్, జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ కోచ్ పై ఆరోపనలు వచ్చినట్లు తెలుపుతున్నారు. వీరిద్దరూ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని బాలికలు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

# 32 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి



**రూ.13,50,864 విలువగల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పితాని**

**పోడూరు, మేజర్ న్యూస్** :ఆచంట నియోజకవర్గంలో దారిద్ర రేఖకు దిగువనున్న పేద వర్గాలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 32 మంది బాధితులకు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రూ. 13,50,864 నగదు విలువ గల చెక్కులు అందజేశారు. ఆచంట మండలం లో కోట్ల దేవాళ్ళు 77,493 పోలిశెట్టి దుర్గా మల్లేశ్వరి 30,786 చలపతి సోమ శేఖర సత్య నారాయణ 99,642 నిమ్మకాయల వాణి మాధవి 35,524 మానుకోండ పెద్దిరాజు 30,000 కుక్కల రాజు 43,565 గుబ్బల ప్రవీణ్ 45,000 వెంద్ర జానకి 20,464 ఆదిమూలం జయ రామ కృష్ణ మణికంఠ 23,400 నర్గాన లక్ష్మణ రావు 31,049 బలనాగు వెంకట రామకృష్ణ రావు గుప్తా 37,100, పెనుగొండ మండలం లో సానబోయిన సుమతి 38,418 దొంగ లక్ష్మి నర్సమ్మ 43,953 గుబ్బల సత్యనారాయణ 35,500 ఏడిద అపర్ణ 30,786 కడలి త్రినాథ్ 25,166 వెంద్ర నరసింహ రావు 46,734 కట్టా విజయ గంగ భవాని 30,786 తానేటి చిట్టి రత్నం 55,028 , పోడూరు మండలం లో కుక్కల శ్రీ రమ్య 1,23,144 తుమ్మ సురేష్ 12,000 కుక్కల రామలక్ష్మి 23,920 తుమ్మా చిట్టెమ్మ 17,150 గరగ లక్ష్మి 45,850 కడలి లీల దుర్గా 23,920 కుక్కల ఉమా దేవి 20,000 పెనుమంట్ర మండలం లో జొన్నాడ ఏడుకొండలు 41,136 శీలబోయిన విమలవతి 42,450 మహాశివబట్టు వీర వెంకట రాఘవ రాజు 31,214 వేడంగి ఏసు రత్నం 18,000 గూడూరి హైమవతి 1,51,686 దంగేటి లక్ష్మి రేష్మ 20,000 నగదు గల చెక్కులను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# 4 మండలాల టిడిపి గ్రామ,మండల కమిటీల నియామకం





**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు కాంపు కార్యాలయంలో ఆప్కాబ్ చైర్మన్, ఏలూరు డిసిసిబి చైర్మన్ ,జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఆద్వర్యంలో నియోజకవర్గంలో గల నాలుగు మండలాల సమావేశం ఆదివారం జరిగింది. నాలుగు మండలాలకు తెలుగుదేశంపార్టీ నియమించిన పరిశీలకుల సమక్షంలో జరిగింది. గ్రామ,మండల కమిటీల నియామకం ఏకగ్రీవంగా జరిగింది. భీమడోలు మండలానికి కుక్కునూరు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, గణపవరం మండలానికి వేలేరుపాడు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అశోక్ ,నిడమర్రు మండలానికి ఏలూరు నియోజకవర్గంకు చెందిన పూజారి నిరంజన్, ఉంగుటూరు మండలానికి ఏలూరు నియోజకవర్గం చెందిన వందనాల శ్రీనివాసరావు, నియోజకవర్గానికి కైకలూరు కు చెందిన మాజీ ఎంఎల్‌సి కమ్మిలి విఠల్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ న్యూరి రామచంద్ర రాజు నియమితులవ్వగా వారి సమక్షంలో మండలాల వారీగాను నియోజకవర్గ సమావేశంలోను కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గం రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకోవాలి





**– ఆగస్టు 28నుండి31వరకు ఐ.ఎఫ్.టి.యు. రాజకీయ తరగతులు,జనరల్ కౌన్సిల్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రపంచంలో మధ్యప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధ ప్రభావం మన భారత ప్రజల పైన, కార్మికవర్గం పైన కూడా పడుతుందనీ, ఈరోజు ఇరాన్‌పై అమెరికా సాగించిన బాంబులుదాడి ప్రపంచపరణాలను తీవ్ర మార్పులకు గురిచేస్తుందని ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి తెలియజేశారు.ఆగస్టు 28,29,30,31 తేదీలలో ఏలూరులో జరగబోవు ఇఫ్టూ రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదం కోసం ఆదివారం ఏలూరు కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన ఇఫ్టూ అనుబంధ కార్మిక సంఘాల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సభలో ఇఫ్టూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వి.మాట్లాడుతూ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి సభలు నిర్వహించిన అనుభవం ఉన్న కార్మిక వర్గం ఆగస్టు నెలలో జరిగే ఇఫ్టూ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయటం కోసం అహర్నిశలు శ్రమించాలని విజ్ఞప్తి చేశారు.

ఇఫ్టూ నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు కె.వి. రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు రాంమ్మోహన్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడి దాన వర ప్రసాద్,ఇ.గ్రీష్మకుమార్, కోశాధికారి ఎం.నాగరాజు తదితరులు ప్రసంగించారు. ఇఫ్టూ నగర సహాయ కార్యదర్శి జి.రాంబాబు ఆహ్వానం పలికారు.ఈ సభకు ఇఫ్టూ అనుబంధ సంఘాల కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రసధుని ఆధ్వర్యంలో పెద్దిబొట్ల బ్రహ్మయ్య స్మారక పురస్కార ప్రదానం



పాలకొల్లు, మేజర్‌న్యూస్: రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో పెద్దిబొట్ల బ్రహ్మయ్య స్మారక పురస్కారం ప్రదానం జరిగింది, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభ కు నూతన అధ్యక్షులు కొట్టి భాస్కరావు అధ్యక్షత వహించారు. నూతన ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకట రత్నం స్వాగతం పలికారు.సలహా మండలి సభ్యులు చెగొండి వివి సత్యనారాయణ మూర్తి నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు.వంగా నరసింహారావు , మాడభూషి కృష్ణ ప్రసాద్‌లు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేసారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన వసుధారాణి వీరలక్ష్మీ దేవి రచనలను రచనలు,కథా సంకలనాలు మానవ జీవితంలోని ప్రేమనీ,స్వేచ్ఛా కాంక్షనీ, మృగ్యమైపోతున్న విలువల్నీబలంగా పట్టి చూపిస్తాయని వివరించారు.మరొక విశిష్ట అతిథి డా.రెంటాల వేంకటేశ్వరరావు వీరలక్ష్మీ దేవి సాహిత్య విమర్శ గ్రంథాలను గురించి వివరిస్తూ ఆమెమంచి రచయిత్రి మాత్రమే కాదనీ మంచి స్నేహితురాలు, నాయకురాలు,అన్వేషి అనీ ఆమె రచనలలో ఆంతరంగిక స్వేచ్ఛ కోసం పెనుగులాట కనిపిస్తుందని అన్నారు.

ముఖ్య అతిథి డా.గుత్తికొండ కొండలరావు మాట్లాడుతూ సాహిత్యంలో స్త్రీల పాత్ర చాలా గొప్పదని, వీరలక్ష్మీ దేవి తాను చూసిన సమాజాన్ని, అసమానతలను, ప్రేమను రాగాలను తన రచనలలో ఎంతో వైవిధ్యంగా చెప్పారని తెలిపారు. పురస్కార గ్రహీత డా.వాడ్రేవు వీరలక్ష్మీదేవి మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు ఎన్నో పురస్కారాలు అందుకున్నా ఈ 2025 రసధుని సాహితీ పురస్కారం తనకెంతో ప్రత్యేకమైనదనీ,అందుకు రసధుని సాహితీ సంస్థ కు ధన్యవాదములు తెలియజేసారు.పెదిబొట్ల బ్రహ్మయ్య రసధుని స్మారక పురస్కార గ్రహీతను పెద్దిబోట్ల లక్ష్మి నారాయణ సోదరులు నగదు పురస్కారంతో బాటు ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో కోశాధికారి ముచ్చర్ల వెంకట సత్యనారాయణ, చెగొండి రంగారావు, జె జయదుర్గా రావు, చల్లా అన్నపూర్ణేశ్వరరావు, బిఎస్ఎన్ఎల్ రాజు, ర్యాలీ విష్ణు మూర్తి, మామిడిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గోపన్నపాలెం - రామసింగవరం ప్రధాన రహదారికి మోక్షం

## - రూ.3 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే చింతమనేని



పెదవేగి,మేజర్‌న్యూస్: పెదవేగి మండలంలో 30 ఏళ్లుగా అభివృద్ధికి నోచు కాకుండా తూట్లు పడ్డ గోపన్నపాలెం నుండి రామసింగవరం వెళ్ళే ప్రధాన రహదారికి ఎమ్ఎల్ఏ చింతమనేని ప్రభాకర్ 3 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి మోక్షం కల్పించారు. 30 ఏళ్లుగా తూట్లు పడి వాహనాలు కూడా నడవలేని విధం గా ధ్వంసమై న ఈ ప్రధాన రహదారిని నాణ్యతా ప్రమాణాలలో ఎక్కడా రాజీ పడకుండా నిర్మించి చింతమనేని శాశ్వత పరిష్కారం చూపారు. వివరాలలోకెలితే గార్లమడుగు పంచాయతీ పరిధి ములక్కాయలపాడు అడ్డరోడ్డు నుండి పెదవేగి మండలం లక్ష్మీపురం మీదగా పెదవేగి,న్యాయంపల్లి, కూచింపూడి నుండి రామసింగవరం విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ఉన్న రహదారి 30 ఏళ్లుగా గజాని కో గుంత పడి పూర్తిగా పాడైపోయింది,

ఈ రహదారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్ఎల్ఏ 3 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి నాణ్యతా ప్రమాణాలలో రాజీ పడని ఒక మంచి కాంట్రాక్టర్‌తో చకచకా రహదారి నిర్మించారు. దీనితో ఏలూరు నుండిగోపన్నపాలెం మీదగా పెదవేగి, కూచింపూడి, రామసింగవరం వరకు గల ప్రధాన రహదారిని నిర్మించారు. ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి న ఎమ్ఎల్ఏ చింతమనేని ప్రభాకర్‌కి ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వగ్రామంలో ఉచిత వైద్య సేవలు





## డాక్టర్ మురళికి అభినందనలు

భీమవరం,మేజర్‌న్యూస్: తన స్వగ్రామ ప్రజల పట్ల తమదైన బాధ్యతతో సేవ చేయాలన్న ఉద్దేశంతో డాక్టర్ మురళి ఆరేటి తుందుర్రు గ్రామంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. భీమవరం మిత్ర మెడికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ క్యాంపులో సుమారు 300 మందికి ఉచితవైద్య సేవలు అందించబడ్డాయి.

డాక్టర్ మురళితో పాటు డా.సాయిబాబు చుండూరి,డా.విక్రాంత్ డా.ప్రియాంక ,డా.సుమ,డా.ప్రశాంత్ నాయుడు తదితరులు రోగులకు సేవలందించారు. బీపీ,షుగర్,కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డా.మురళి మాట్లాడుతూ స్వగ్రామంలో సేవలందించడం నా అదృష్టం. గ్రామ ప్రజలఆరోగ్యానికి మేము అందుబాటులో ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాంట్రాక్టుల నరసింహ రావు,గ్రామ సర్పంచ్ ఆరేటి వీరాస్వామి నాయుడు,తాడేరు సొసైటీ మాజీ చైర్మన్ ఆరేటి అబ్బులు,జనసేన నేతలు కొట్టు సురేష్, కొట్టు త్రినాథ్,ఎంపీటీసీ ఆరేటి వాసు,జక్కంపూడి సతీష్,గ్రామపెద్దలు చీడే సుబ్బారావు,జక్కంపూడి బాబ్జి,ఆరేటి చంద్రరావు, చీడే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .క్యాంప్ ముగింపు సందర్భంగా గ్రామస్తులు డాక్టర్ల మురళి సేవలను అభినందిస్తూ ఘనంగా సత్కరించారు.

## మత్తు పదార్థాలు అమ్మినా, సేవించినా చర్యలు : సిఐ నాగరాజు




భీమవరం,మేజర్‌న్యూస్ : యువత భవిష్యత్తును, కుటుంబ జీవితాలను హరిస్తున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భీమవరం వన్ టౌన్ సిఐ నాగరాజు అన్నారు. పోలీస్ ఈగల్ ఆధ్వర్యంలో భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ అవగహన ర్యాలీ నిర్వహించారు. సిఐ నాగరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు కదలికలపై జాగ్రత్తగా వ్యవహరించాలని, చెడుమార్గాలవైపువెళ్లకుండా చూసుకోవాల న్నారు.మత్తు పదార్థాల వల్ల యువత శారీరకంగానూ మానసికంగానూ తీవ్రంగా బలహీన పడిపోతారని,భవిష్యత్తు నాశనం అవుతుందని, ఇటువంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మత్తు పదార్థాలు సరఫరా చేసినా అమ్మినా సేవించినా చట్టపరమైన శిక్షలకు గురవుతారన్నారు. ఈగల్ అద్వ జర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు కిరణ్, కృష్ణాజి, బిసి హాస్టల్ వార్డెన్ కడలి శ్రీనివాస్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సిఐ సురేష్ దంపతులు



జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్: జంగారెడ్డిగూడెం పట్టణంలో గోకుల తిరుమల పారజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సిఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎం.వి సురేష్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ మర్యాదలతో ఈవో కలగర శ్రీనివాసు అర్చకులు,నల్లూరి రవికుమార్ చార్యులు స్వాగతం పలికారు.

## టీడీపి ఇంచార్జ్ బాబ్జితో జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు సాయిబాబు భేటీ



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: టీడీపి ఇంచార్జ్ ,భవన నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల బాబ్జిని మర్యాద పూర్వకంగా కలిసిన పశ్చిమ గోదావరి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి పెంటపాడు మండల సంస్థాగత ఎన్నికల పరిశీలకులు చుక్కా సాయిబాబు కమిటీల నియామకం గురించి చర్చించారు. మండల టీడీపి అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, ముప్పిడి రమేష్, కాకర చిట్టిరాజు పోనుగుపాటి పండుబాబు తేలి కిరణ్ శ్రీరాముల నాగేశ్వరరావు మార్లపూడి మహేష్ పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి వర్మకు 'కొట్టు' క్షమాపణ చెప్పాలి



ప్రతి పనికి కమిషన్లు తీసుకున్నావు కాబట్టే నిన్ను చిల్లర కొట్టు సత్యనారాయణ అంటున్నారు

బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ రోడ్డు ధనరెసిడెన్సిలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ పత్రికా సమావేశం నిర్వహించారు.వర్మ కౌన్సిలర్ స్థాయి అన్న మాజీమంత్రి కొట్టు పై ఘాటుగా స్పందించిన తాడేపల్లిగూడెం బిజెపి శ్రేణులు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మను విమర్శించే స్థాయి కొట్టు సత్యనారాయణకు లేదు.కొట్టు సత్యనారాయణ రెండుసార్లు మాత్రమే ఎమ్మెల్యేగా గెలిచాము. ఐదుసార్లు ప్రజల ఆదరణ పొందలేకపోయావు. ఆ రెండుసార్లు కూడా వైసిపి గాలిలో గెలిచావు గాని మీ స్వతహాగా గెలవలేదని ఈతకోట తాతాజీ ఎద్దేవా చేశారు. గెలిచిన సమయంలో మీరు సాధించింది ఏమీ లేదు ఇప్పుడు ఓడిపోయినాక ఇంట్లో ఉండటం మేలని సూచించారు. కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ జిల్లా అభివృధి చేయడం కోసం పనిచేస్తున్నారు. తాడేపల్లిగూడెం ప్రజలు నీ గురించి ఏమి మాట్లాడుతున్నారో తెలుసుకో, ముసునూరుపాడు నుండి హార్టికల్చర్ యూనివర్సిటీ వరకు రహదారుల నిమిత్తం 23 కోట్లు రూపాయలు మాజీ మంత్రి మాణిక్యాలురావు తీసుకువచ్చారు. రెండో వంతెన నిర్మాణంలో నువ్వు ఎంత కమిషన్ తీసుకున్నావో తెలియదా, తాడేపల్లిగూడెం పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైన్ వల్ల మీ వల్లే నాశనం అయిందని తాతాజీ విమర్శించారు. నువ్వు ఎమ్మెల్యే గా తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి ఏమి చేశావు. పేకాట క్లబ్ ఎక్కడ ఉన్నాయి దమ్ముంటే పట్టించు అని సవాలు విసిరారు. రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంలో నీ పర్సంటేజ్ కోసం టెండర్ వేసినవాళ్ళు వెనక్కి వెళ్ళిపోయారు. చిల్లర తీసుకుంటున్నావ్ కాబట్టే నిన్ను చిల్లర కొట్టు సత్యనారాయణ అంటున్నారు. త్వరలో సీబీఐ విచారణలో నువ్వు జైలు కు వెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు. మున్సిపల్ కార్యాలయంలో భారీ అవినీతి చేసింది నీవు కాదా, తాడేపల్లిగూడెంలో పెండింగ్లో ఉన్న పనులను నువ్వు మంత్రిగా ఉన్న 5 ఏళ్లలో ఏమి చేశారు అని అన్నారు. ఇప్పటికైనా కొట్టు సత్యనారాయణ కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కి క్షమాపణ చెప్పాలి. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అయినం బాలకృష్ణ, కోట రాంబాబు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు







**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** తణుకు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గోవిందా గెస్ట్ హౌస్ ను బలముగా ఢీకొంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం గుడి సెంటర్లో చిన్న వెంకన్న ఆలయానికి వచ్చిన భక్తులు ప్రయాణికులను సుమారు 80 మందిని ఎక్కించుకుని బయలుదేరు క్రమంలో డ్రైవర్ హ్యాండ్ బ్రేక్ తీయగా బ్రేక్ ఫెయిల్యూర్ అయ్యింది.డ్రైవర్ అప్రమత్తమై కొద్దివేటి దూరములో ఖాళీ ప్రదేశం డ్రైనేజీలోకి తిప్పగా శ్రీ గోవిందా గెస్ట్ హౌస్ ను ఢీకొని ఆగింది. ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయని ఎవరికి ఏ విధమైన ప్రాణహాని జరగలేదని.రద్దీ ప్రదేశమైన ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు.స్వల్ప గాయాలైన ప్రయాణికులను తెలుగుదేశంపార్టీ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ దగ్గరుండి ప్రథమ చికిత్స అందించి వారి గమ్య స్థలాలకు చేర్చారు.

# సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శిగా హేమ శంకర్










**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు ఆదివారం విలేకరులసమావేశంలో నూతనకమిటీ ఎన్నిక తీసుకున్న నిర్ణయాలు,తీర్మానాలు పత్రికలకు విడుదలు చేశారు.ఈ సందర్భంగా హేమ శంకర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ శనివారం ఏలూరు ఏరియా సమితి 6వ మహాసభలు స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంస్ఫూర్తి భవనం నందు జరిగాయని,ఈ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్,జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారని పేర్కొన్నారు.

నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఏలూరు ఏరియా సమితికార్యదర్శిగా ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శులుగా, కురెళ్ళ వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మి ఇందిరా,మావూరి విజయ,సాయన అభిలాష్ కుమార్,గొర్లి స్వాతి,కొల్లూరి సుధారాణి,లతో పాటు19 మంది కౌన్సిల్ సభ్యులుగా, ఇద్దరు ప్రత్యేక ఆహ్వానితులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పేరుకు మాత్రమే ఏలూరు జిల్లా కేంద్రం, కార్పొరేషన్‌గా ఉందని అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడి ఉందన్నారు. నగర కార్పొరేషన్ పరిధిలో ఇళ్ళు లేని పేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలంతో పాటు రూ.5లక్షలు ఇవ్వాలని,పోణంగి,మాదేపల్లి, కొమడవోలు,కొత్తూరుతదితర ప్రాంతాల లోని జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని తీర్మానం చేశామని తెలిపారు.

చొదిమెళ్ళ నుండి శనివారపు పేట దత్తాత్రమం వరకు తమ్మిలేరుపై వంతెన నిర్మించాలని,పవర్ పేటలోని అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలో నీరు రాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని తీర్మానం చేశామన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్,ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మి ఇందిరా,జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి,కౌన్సిల్ సభ్యులు కే కృష్ణమాచార్యులు, బజంత్రీ శ్రీనివాస్, వెదురుపర్తి శారద,లక్కోజు జగదీశ్వరి,కొండేటి రాంబాబు, శాయన అభిలాష్ కుమార్,కాటూరి శ్రీధర్,గొర్లి స్వాతి,కొల్లూరి సుధారాణి, బళ్ల కనకదుర్గారావు ఉప్పులూరి లక్ష్మి, భవాని,కొల్లూరి సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెదవేగి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్‌న్యూస్:**పెదవేగి సెక్షన్‌పెదవేగి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న యస్ఎంసి స్కూల్ నుండి సీతాపురం గ్రామం వరకు, రామసింగవరం గ్రామానికి చెట్లు నరుకుట నిమిత్తం ఈ నెల 23వ తేదీ సోమవారం ఉదయం8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదలచేయ బడునని ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# పేదలందరికీ ఇల్లు దక్కించేందుకు పోరాడాలి

– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఏలూరు ఏరియా నూతన సమితి సమావేశం కురెళ్ళ వరప్రసాద్ అధ్యక్షతన ఆర్.ఆర్.పేట,స్ఫూర్తి భవన్ నందు జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాకు కేంద్రంగా, కార్పోరేషన్ అంటూ పేరుకే గాని ఏలూరులో ప్రజలకు ఇప్పటికి పరిష్కారం కాని సమస్యలు అనేకం ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వాలు, పాలకవర్గాలు మారుతున్న ప్రజల సమస్యలు పరిష్కారం కావటంలేదనీ, ఎవరికి వారు వారి ప్రభుత్వం సమయంలో అక్కడక్కడ కొన్ని రోడ్లు, డ్రైన్లు,కాలనీలు నిర్మించి చేతులు దులుపుకుంటున్నారు. కానీ,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఒక ప్రణాళికబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేయటంలేదని విమర్శించారు.ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఏలూరు నగరంలో అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ పారిశుధ్యం రోడ్లు వంటి వసతులపై పోరాటాలు నిర్వహించడంతోపాటు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని, టిడ్కో ఇళ్లకు మౌలిక వసతులు కల్పించి తక్షణమే లబ్ధిదారులకు అందించే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని అన్నారు.జూలై 5,6,7 తేదీలలో చింతలపూడి మండలంలో జరుగుతున్న సిపిఐ ఏలూరు జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏరియా సహాయ కార్యదర్శులు కురెళ్ల వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మి ఇందిరా,సిపిఐ సీనియర్ నాయకులు ఏలూరు నగర ఏఐటీయూసీ అధ్యక్షులు కొంపల్లి కృష్ణమాచార్యులు కొండేటి బేబీ,కొల్లూరి సుధారాణి,గొర్లి స్వాతి, కాటూరి శ్రీధర్,భజంత్రీ శ్రీనివాసరావు, కొండేటి రాంబాబు, శాయన అభిలాష్ కుమార్,లక్కోజు జగదీశ్వరి, వీరమల్లు దత్తాత్రేయ, వెదురుపర్తి శారద, బళ్ల కనకదుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**పోలవరం,మేజర్‌న్యూస్:** దేవీపట్నం మండలం కొండ మొదలు పంచాయతీ ప్రజలకి 426 ఎకరాల భూమిని తక్షణమే అప్పగించాలి.పోలవరం ప్రాజెక్టు ప్రారంభించి 21 సంవత్సరాలు కావస్తున్న నిర్వాసితుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడిలాగా మారింది. రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ఈ నెల 24వ తేదీ మంగళవారం ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నిర్వాసిత కాలనీలన్నీ తక్కువ కూలికి దొరికే లేబర్ అడ్డాలుగా మారాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం కొండ మొదలు పంచాయతీలో గిరిజనుల సాగులో ఉన్న 426 ఎకరాల భూమికి ప్రభుత్వం 2017లో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందాన్ని అమలు చేయమని గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని కోరుతున్న ఇప్పటికీ పరిష్కారం చేయలేదు. కత్తనపల్లి కొత్తగూడెం గ్రామాలకు చెట్లనష్టపరిహారం,ఆర్అండ్ఆర్,భూమికి భూమికి భూమి ఇవేవీ ఇవ్వలేదు ఎన్నో దఫాలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొచ్చిన ఫలితం లేకుండా పోయింది. ఈ నెల 23న రంపచోడవరం ఐటీడీఏ ఆఫీస్ వద్ద కొండ మొదలు సర్పంచ్, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు వేట్ల విజయ దీక్షను ప్రారంభిస్తారు.